ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రాన్ని పరిశీలించి మాట్లాడుతున్న కలెక్టర్ హనుమంతు కె.జెండగే

పోస్టల్ బ్యాలెట్ వినియోగానికి అన్ని ఏర్పాట్లు

- కలెక్టర్ హనుమంతు కె.జెండగే

భువనగిరి కలెక్టరేట్, మే 5 : ఎన్నికల విధుల్లో ఉండే సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ వినియోగానికి అన్ని ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ హనుమంతు కె.జెండగే తెలిపారు. ఆదివారం భువనగిరి పట్టణంలోని వెన్నెల ఇంజినీరింగ్ కళాశాలలో ఎన్నికల విధుల్లో ఉన్న సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునేందుకు ఏర్పాటు చేసిన ఓటరు ఫెసిలిటేషన్ సెంటర్‌ను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఓటర్లకు ఎలాంటి ఇబ్బంది లేకుండా సమగ్ర చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఆయన వెంట జిల్లా అధికారులు ఉన్నారు.

పోలింగ్ సమయం గంటపాటు పొడిగింపు

భువనగిరి కలెక్టరేట్ : భువనగిరి పార్లమెంట్ పరిధిలోని అన్ని అసెంబ్లీ సెగ్మెంట్లలో మే 13న పోలింగ్ సమయాన్ని గంటపాటు పొడిగిస్తూ ఎన్నికల కమిషన్ ఉత్తర్వులు జారీ చేసినట్లు కలెక్టర్ హనుమంతు కె.జెండగే ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్‌కు అనుమతి ఇచ్చినట్లు పేర్కొన్నారు. ప్రజలంతా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు.

ఎండలతో జాగ్రత్తగా ఉండాలి...

భువనగిరి కలెక్టరేట్, మే 5 : తీవ్ర ఎండల దృష్ట్యా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ హనుమంతు కె.జెండగే ఆదివారం ఒక ప్రకటనలో ప్రజలకు విజ్ఞప్తి చేశారు. టెంపరేచర్ పెరిగే క్రమంలో శరీరంలోని ఖనిజ లవణాలు, నీరు ఆవిరై శరీరం డీహైడ్రేషన్‌కు గురై వడదెబ్బ తగిలే అవకాశం ఉందని పేర్కొన్నారు. కావున ప్రజలు ఎట్టి పరిస్థితిలో ఎండలో తిరుగవద్దని, రోజువారీ పనిచేసే కూలీలు, రైతులు కార్మికులు, వ్యాపారులు ఉదయం 11 గంటల లోపు, సాయంత్రం 4 గంటల తర్వాత పని చేసుకోవాలని సూచించారు. చల్లని నీరు, మజ్జిగ, నిమ్మరసం, కొబ్బరి నీళ్లు, ఓఆర్ఎస్ ద్రావణాలను వెంట ఉంచుకోవాలని తెలిపారు. ఇంట్లో తయారు చేసిన ఆహార పదార్థాలను మాత్రమే వినియోగించాలని సూచించారు. వడదెబ్బ తగిలినట్లు అనిపిస్తే ఆశ కార్యకర్త వద్ద గానీ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గానీ, మెడికల్ షాపులో గానీ ఓఆర్ఎస్ ప్యాకెట్లు తీసుకొని స్వచ్ఛమైన నీటిలో కలుపుకొని తాగాలని తెలిపారు. అవసరమైతే 108కు కాల్ చేసి ఆస్పత్రికి వెళ్లాలని సూచించారు.

భువనగిరి ఎంపీగా క్యామ మల్లేశ్ గెలుపు ఖాయం

- బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బీసు చందర్‌గౌడ్

ఆత్మకూరు(ఎం) : సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు చందర్‌గౌడ్

ఆత్మకూరు(ఎం), మే 5 : భువనగిరి ఎంపీగా బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేశ్ గెలుపు ఖాయమని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బీసు చందర్ గౌడ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ.. క్యామ మల్లేశ్ గెలుపు కోసం పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు ఇంటింటి ప్రచారం చేపట్టాలన్నారు. సమావేశంలో రైతుబంధు సమితి జిల్లా మాజీ డైరెక్టర్ కోరె భిక్షపతి, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గడ్డం దశరథగౌడ్, రైతు విభాగం మండలాధ్యక్షుడు పుట్ట నర్సిరెడ్డి, మాజీ సర్పంచ్ కోల సత్తయ్యగౌడ్, యువజన విభాగం మండలాధ్యక్ష, కార్యదర్శులు ప్రతికంఠం శంతన్‌రాజు, దుంప పరశురాములు పాల్గొన్నారు.

కనులపండువగా రథోత్సవం

రథోత్సవం ఊరేగింపులో పాల్గొన్న గ్రామస్తులు

ఆత్మకూరు(ఎం), మే 5 : మండల కేంద్రంలో రామలింగేశ్వర స్వామి కల్యాణమహోత్సవ ఉత్సవాల్లో భాగంగా శనివారం రాత్రి రథోత్సవం ఊరేగింపును కనుల పండువగా నిర్వహించారు. గ్రామస్తులంతా ఊరేగింపులో పాల్గొని ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గుండెగాని ఐలయ్యగౌడ్, ఎంపీటీసీ యాస కవిత, మాజీ సర్పంచ్‌లు నగేశ్, చందర్‌గౌడ్, లక్ష్మారెడ్డి, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

చెక్‌డ్యాం నిర్మాణ పనుల పరిశీలన

ఆత్మకూరు(ఎం) చెక్‌డ్యామ్‌ను పరిశీలిస్తున్న నీటి పారుదల శాఖ డీఈ సునీల్‌ప్రసాద్

ఆత్మకూరు(ఎం), మే 5 : కొరటికల్–ఆత్మకూరు(ఎం) గ్రామాల మధ్యన బిక్కేరువాగులో రూ.4 కోట్లతో నిర్మిస్తున్న చెక్‌డ్యాం నిర్మాణ పనులను నీటి పారుదల శాఖ డీఈ సునీల్‌ప్రసాద్ ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... చెక్‌డ్యాం నిర్మాణం రెండు గ్రామాల రైతులకు ఎంతగానో ఉపయోగపడడంతోపాటు భూగర్భజలాలు పెరిగి వ్యవసాయ బావుల్లో ఊట పెరుగున్నట్లు తెలిపారు.

కొనసాగుతున్న హోం ఓటింగ్

వలిగొండ : సుంకిశాలలో ఓటు హక్కు వినియోగించుకుంటున్న వృద్ధుడు

రాజాపేట, మే 5 : మండలంలోని పలు గ్రామాల్లో ఆదివారం వృద్ధులు, దివ్యాంగులు హోం ఓటింగ్‌ను వినియోగించుకున్నట్లు తాసీల్దార్ దామోదర్ తెలిపారు. మండలంలోని నర్సాపురం, పాముకుంట, సింగారం, జాల, బొందుగుల, రాజాపేట, రేణికుంట, బేగంపేట, చల్లూరు, దూదివెంకటాపురం, సోమారం గ్రామాల్లో 25 మందికి గానూ 25 మంది హోం ఓటింగ్‌ను వినియోగించుకున్నట్లు తెలిపారు.

వలిగొండ : మండలంలోని ప్రొద్దటూర్, అక్కంపల్లి, సుంకిశాల, ఏదుళ్లగూడెం, వెల్వర్తి, గొల్లెపల్లి, వర్కట్‌పల్లి, నెమిలకాల్వ గ్రామాల్లో హోం ఓటింగ్ నిర్వహించారు. ఎన్నికల మొబైల్ బృందం సభ్యులు ఇంటింటికీ తిరిగి వృద్ధులు, వికలాంగులతో ఓట్లు వేయించారు. కార్యక్రమంలో ప్రిసైడింగ్ ఆఫీసర్ ఎస్‌వీ రామరాజు, ఆర్ఐ కరుణాకర్‌రెడ్డి, మైక్రో అబ్జర్వర్ నిఖిల్, శ్రీను, గణేశ్ పాల్గొన్నారు.

చౌటుప్పల్ రూరల్ : మండలంలోని దేవలమ్మనాగారం, తంగడపల్లి, మల్కాపురం, తూప్రాన్‌పేటలో ఆదివారం హోం ఓటింగ్ నిర్వహించారు. మండలంలో మొత్తం 20 మంది వృద్ధులు ఓటు హక్కును వినియోగించుకున్నట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో ఎన్నికల అధికారి శ్రీనివాస్, ఆర్ఐ సుధాకర్‌రావు, మైక్రో అబ్జర్వర్ నవీన్ పాల్గొన్నారు.

భువనగిరి కలెక్టరేట్ : మన్నెవారిపంపులో ఇంటింటి ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



రాజాపేట : రఘునాథపురంలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ అధ్యక్షుడు కొండం రాజు

ఆలేరు రూరల్ : శివలాల్‌తండాలో క్యామ మల్లేశ్‌కు ఓటు వేయాలని ప్రచారం నిర్వహిస్తున్న మాజీ సర్పంచ్ ఏసిరెడ్డి మహేందర్‌రెడ్డి

జోరుగా బీఆర్ఎస్ ప్రచారం

- ఇంటింటికీ తిరిగి ఓట్లు అభ్యర్థిస్తున్న పార్టీ శ్రేణులు
- ప్రచారానికి బ్రహ్మరథం పడుతున్న ప్రజలు

భువనగిరి కలెక్టరేట్, మే 5 : భువనగిరి ఎంపీగా బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేశ్‌ను గెలిపించాలని కోరుతూ ఆ పార్టీ శ్రేణులు చేపట్టిన ప్రచారం జోరందుకుంది. ఇంటింటికీ తిరుగుతూ నమూనా బ్యాలెట్ చూపి ఓట్లు అభ్యర్థిస్తున్నారు. ఆదివారం భువనగిరి మండలంలోని మన్నెవారిపంపు, హన్మాపురం, ముత్తిరెడ్డిగూడెం, గంగసానిపల్లిలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు జనగాం పాండు, జడ్పీటీసీ బీరు మల్లయ్య, పీఏసీఎస్ చైర్మన్ నోముల పరమేశ్వర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నలమాస రమేశ్‌గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ అబ్బగాని వెంకట్‌గౌడ్, పీఏసీఎస్ మాజీ చైర్మన్ ఎడ్ల సత్తిరెడ్డి, మాజీ ఎంపీపీలు అతికం లక్ష్మీనారాయణగౌడ్, కేశవపట్నం రమేశ్, నాయకులు కంచి మల్లయ్య, చందుపట్ల రాజేశ్వర్‌రావు, బింగి జంగయ్య, సింగిరెడ్డి నర్సిరెడ్డి, సిల్వేరు మధు, ఆమనగంటి వెంకటేశ్, బోయిన పాండు, నాగపురి కృష్ణ, ఆముదాల రమేశ్, సాధునేని ఉపేందర్, దేవేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట : కారు గుర్తుకు ఓటేసి బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేశ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీ పట్టణ సెక్రటరీ జనరల్ పాపట్ల నరహరి కోరారు. ఆదివారం పట్టణంలోని 12వ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఓటర్లకు నమూనా ఈవీఎంను చూపిస్తూ ప్రచారం చేపట్టారు. కార్యక్రమంలో బీఆర్ఎస్‌కేవీ మండలాధ్యక్షుడు ర్యాకల రాజుగౌడ్, నాయకులు గడ్డమీది రాజాలు, బబ్బూరి వెంకటేశ్, బుడిగె సత్తయ్య, శ్రీనివాస్, కంసాని హరీశ్ పాల్గొన్నారు.

రామన్నపేట : మండలంలోని సిరిపురం, సర్నేనిగూడెంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్‌కు ఈ ఎన్నికల్లో ఓటుతో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఆయా గ్రామశాఖల అధ్యక్షులు బండ శ్రీనివాస్‌రెడ్డి, ధర్నె భాస్కర్ ఆధ్వర్యంలో జరిగిన ప్రచారంలో మండల ప్రధాన కార్యదర్శి పోశబోయిన మల్లేశం, బందెల రాములు, బొక్క మాధవరెడ్డి, కన్నెబోయిన బలరాం, ఎంపీటీసీ వేమవరపు సుధీర్‌బాబు, పున్న వెంకటేశం, కూనూరు ముత్తయ్య, మిర్యాల మల్లేశం, శ్రవణ్‌కుమార్‌రెడ్డి, శంకరయ్య, జంగయ్య పాల్గొన్నారు.

అడ్డగూడూరు : మండలంలోని బొడ్డుగూడెంలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పదేండ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్‌రెడ్డి, ఎంపీపీ దర్శనాల అంజయ్య, సింగిల్‌విండో చైర్మన్ పొన్నాల వెంకటేశ్వర్లు, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి చౌగోని సత్యంగౌడ్, మాజీ ఎంపీటీసీ పూలపల్లి జనార్దన్‌రెడ్డి, వెంపల్ల నర్సిరెడ్డి పాల్గొన్నారు.

మోత్కూరు : కాంగ్రెస్, బీజేపీ మాయ మాటలు నమ్మి మోసపోవద్దని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పొన్నెబోయిన రమేశ్ అన్నారు. మండలంలోని అనాజిపురంలో బీఆర్ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొణతం యాకూబ్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి గిరిగాని శ్రీను, మహిళా విభాగం అధ్యక్షురాలు మల్లం అనిత, మున్సిపాలిటీ అధ్యక్ష, కార్యదర్శులు జంగ శ్రీను, గజ్జి మల్లేశ్, నాయకులు మల్లయ్య, జానమ్మ, వెంకటయ్య, నర్సిరెడ్డి, శంకర్, యాదయ్య, సంతోష్‌రెడ్డి, వెంకటయ్య, ఎల్లయ్య, రాజు, నరేశ్, కిష్టయ్య పాల్గొన్నారు.

రాజాపేట : క్యామ మల్లేశ్ గెలుపు కోసం మండలంలోని రఘునాథపురంలో బీఆర్ఎస్ అధ్యక్షుడు కొండం రాజు ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఓటర్లకు వివరిస్తూ ఓట్లు అభ్యర్థించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు రామిండ్ల నరేందర్, గుర్రం సిద్దిరాములు, బీఆర్ఎస్ మండల నాయకులు కటకం వెంకటేశం, మిట్ట కార్తీక్, పోచయ్య పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : మండలంలోని గుండ్లగూడెం మధిర ఆవాసం శివలాల్‌తండాలో మాజీ సర్పంచ్ ఏసిరెడ్డి మహేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో కేతావత్ జయరాంనాయక్, సుందర్‌నాయక్, రవీందర్‌నాయక్, రాజునాయక్, శ్రీనివాస్‌నాయక్ పాల్గొన్నారు.

భువనగిరి అర్బన్ : భువనగిరి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కారు గుర్తుకు ఓటు వేసి క్యామ మల్లేశ్‌ను గెలిపించాలని మున్సిపల్ మాజీ చైర్మన్ ఎన్నబోయిన ఆంజనేయులు కోరారు. ఆదివారం భువనగిరి పట్టణంలోని 2, 28వ వార్డుల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించి కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు ఏవీ కిరణ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు రఘునాథ్, సూరజ్, మల్లేశ్ పాల్గొన్నారు.

యాదగిరిగుట్టలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ పట్టణ సెక్రటరీ జనరల్ పాపట్ల నరహరి

రామన్నపేట : సిరిపురంలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

అడ్డగూడూరు : బొడ్డుగూడెంలో ఇంటింటి ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మోత్కూరు : అనాజిపురంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

బొందుగులలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

రాజాపేట, మే 5 : మండలంలోని బొందుగుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం 2005-2006 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా చదువుకునే రోజుల్లోని జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజమల్లయ్య, మల్లయ్య, సుజాత, వేణు, సౌమ్య, సత్యవతి, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

శ్రీకృష్ణ యాదవ సంఘం నూతన కమిటీ

నూతన కమిటీని సన్మానిస్తున్న కమిటీ సభ్యులు

ఆలేరు రూరల్, మే 5 : శ్రీకృష్ణ యాదవ సంఘం నూతన కమిటీని ఆదివారం మండలంలోని కొలనుపాకలో ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షులుగా గంగుల సోమరాజు, చిరబోయిన అశోక్, అధ్యక్షుడిగా చిరబోయిన నరేశ్, ఉపాధ్యక్షుడిగా రాజబోయిన సోమరాజు, గౌరవ సభ్యులుగా రాజబోయిన కొండల్, చిరబోయిన రమేశ్, ప్రధాన కార్యదర్శులుగా దొరగొల్ల అశోక్, రాజబోయిన భాస్కర్, కోశాధికారిగా చిరబోయిన అనిల్, సలహాదారులుగా రాగం మల్లికార్జున్, చిరబోయిన పరమేశ్, సొంటెం మధు, రాగం సోమరాజు, గంగుల శేఖర్, రాజబోయిన వెంకటేశ్‌ను ఎన్నుకున్నారు.

బీఆర్ఎస్‌ను గెలిపించేందుకు ప్రజలు సిద్ధం : నిరంజన్‌గౌడ్

చౌటుప్పల్ రూరల్, మే 5 : పార్లమెంట్ ఎన్నికల్లో మోసపూరిత కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పి బీఆర్ఎస్‌ను గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆ పార్టీ మండలాధ్యక్షుడు గిర్కటి నిరంజన్‌గౌడ్ అన్నారు. ఆదివారం మండలంలోని జైకేసారంలో పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. భువనగిరి బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేశ్ గెలుపొందడం ఖాయమన్నారు. సమావేశంలో మాజీ జడ్పీటీసీ పెద్దింటి బుచ్చిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు చిన్నం బాలరాజు, మెట్టు మహేశ్వర్‌రెడ్డి, ఆల్మాస్‌పేట కృష్ణ, సుర్వి మల్లేశం, దొడ్డి శ్రీశైలం పాల్గొన్నారు.

వ్యక్తి ఆత్మహత్య

బీబీనగర్, మే 5 : ఆర్థిక ఇబ్బందులతో ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలో చోటుచేసుకుంది. ఎస్ఐ అమర్‌సింగ్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని గూడూరుకు చెందిన జుర్రు రాజు కుమారుడు మూడు నెలల క్రితం మృతి చెందాడు. కొడుకు చనిపోవడంతో అప్పటి నుంచి రాజు మానసికంగా, ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నాడు. ఆదివారం ఉదయం తన వ్యవసాయ క్షేత్రం వద్ద రేకుల షెడ్డులో తాడుతో ఉరేసుకున్నాడు. మృతుడి భార్య లావణ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ఆర్థిక సాయం

వలిగొండ, మే 5 : మండలంలోని సుంకిశాలలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన ఈర్లపల్లి బొందయ్య, దేశపాక సాయికీర్తన కుటుంబ సభ్యులకు పైళ్ల సత్యనారాయణరెడ్డి–రమణమ్మ జ్ఞాపకార్థం వారి కుమారుడు, కోడలు పైళ్ల వెంకట్‌రెడ్డి–షాలిని దంపతులు ఆదివారం రూ.10 వేల చొప్పున ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పైళ్ల రాజవర్ధన్‌రెడ్డి, రాజేందర్‌రెడ్డి, తుమ్మల సత్యనారాయణరెడ్డి, మారోజు పరిపూర్ణాచారి, పగిడిమర్రి దశరథ, బొక్క విఠల్‌రెడ్డి, బొక్క భాస్కర్‌రెడ్డి, ఇంజమూరి రమేశ్, పోలేపల్లి బాలనర్సింహ, మల్లేశం, ఈర్లపల్లి మధు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు చేయూత

రాజాపేట, మే 5 : పార్థించే పెదవుల కన్నా.. సాయం చేసే చేతులు మిన్న అంటారు. మనం చేసే సాయం చిన్నదైనప్పటికీ పేదలకు అది ఎంతగానో ఉపయోగపడుతుంది. పేదలకు సాయం చేయాలనే తపనతో బీఆర్ఎస్ రాజాపేట మండల ప్రధాన కార్యదర్శి రేగు సిద్ధులు ముందుకు వస్తున్నాడు. గ్రామంలో ఎవరైనా మృతి చెందితే ఆ కుటుంబానికి తన వంతు సాయం చేస్తూ గొప్ప మనసు చాటుకుంటున్నాడు. ఇప్పటికే ఎంతో మంది కుటుంబాలకు 50 కిలోల చొప్పున బియ్యం అందిస్తూ శభాష్ అనిపించుకుంటున్నాడు.

గుట్ట లక్ష్మీనరసింహుడి క్షేత్రం కిటకిట

క్యూలైన్‌లో భక్తుల కోలాహలం

యాదగిరిగుట్ట, మే 5 : యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి దివ్యక్షేత్రం భక్తులతో కిటకిటలాడింది. వేసవి సెలవులు కావడంతో ఆదివారం నారసింహుడిని దర్శించుకునేందుకు భక్తులు భారీగా తరలివచ్చారు. తెల్లవారుజాము నుంచే స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. స్వామివారి ధర్మదర్శానికి 3 గంటలు, వీఐపీ దర్శనానికి 2 గంటల సమయం పట్టినట్లు భక్తులు తెలిపారు. నిత్య తిరుకల్యాణోత్సవంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రధానాలయంలోని కల్యాణ మండపంలో స్వామి, అమ్మవార్లకు ఉదయం సుదర్శన నారసింహ హోమం నిర్వహించారు. స్వామి, అమ్మవార్లను దివ్యమనోహరంగా అలంకరించి గజవాహనంపై కల్యాణోత్సవ సేవ జరిపారు. నిత్య తిరుకల్యాణ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. స్వామివారికి మధ్యాహ్నం ఆరగింపు చేపట్టారు. సాయంత్రం వెండి మొక్కు జోడు సేవలు, దర్బార్ సేవలో భక్తులు పాల్గొని తరించారు. రాత్రి శయనోత్సవం జరిపించారు. పాతగుట్ట ఆలయంలో ఆర్జిత పూజలు నిర్వహించారు. సుమారు 43 వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నట్లు ఆలయ అధికారులు వెల్లడించారు. ఆలయ ఖజానాకు రూ.53,32,909 ఆదాయం సమకూరినట్లు ఈఓ భాస్కర్‌రావు తెలిపారు.

ఈదురుగాలుల బీభత్సం

- నేల రాలిన మామిడి
- కూలిన చెట్లు, విద్యుత్ స్తంభాలు
- పలు చోట్ల పిడుగుపాటుకు పశువుల మృతి

అడ్డగూడూరు ఐకేపీ కేంద్రంలో తడిసిన ధాన్యం బస్తాలు

మోత్కూరు, మే 5 : జిల్లాలోని పలు ప్రాంతాల్లో ఆదివారం సాయంత్రం ఈదురగాలులతో కూడిన వడగండ్ల వాన కురిసింది. మోత్కూరు మండలంలోని పలు గ్రామాల్లో మామిడి తోటల్లో కాయలు నేలరాలాయి. విద్యుత్ స్తంభాలు, చెట్లు విరిగిపడ్డాయి. కరెంటు సరఫరా నిలిచిపోయింది. పలు ఇండ్ల పైకప్పులు ఎగిరిపడ్డాయి. మోత్కూరు వ్యవసాయ మార్కెట్‌తోపాటు ముశిపట్ల, పొడిచేడు, పాటిమట్ల, పాలడుగు, దాచారం ఐకేపీ కేంద్రాల్లో ధాన్యం రాశులపై రైతులు టార్పాలిన్లు కప్పి జాగ్రత్తపడ్డారు.

గుండాల : మండలంలోని పలు గ్రామాల్లోని కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడిసిపోయింది. కాంటా వేసిన ధాన్యం బస్తాలు సైతం వానకు తడిసి ముద్దయ్యాయి. తుర్కలషాపురంలో జక్కుల యాదయ్యకు చెందిన పాడి గేదె పిడుగుపాటుకు మృతి చెందింది.

అడ్డగూడూరు : మండలంలోని కోటమర్తికి చెందిన చిప్పలపల్లి బాలమల్లు రోజు మాదిరిగానే తన గేదెను మేపుకొని ఇంటికి వచ్చి కట్టేస్తుండగా పిడుగు పడడంతో గేదెతోపాటు బాలమల్లు అక్కడికక్కడే మృతి చెందాడు.

సంస్థాన్ నారాయణపురం : మండల వ్యాప్తంగా కురిసిన ఈదురుగాలుల వర్షానికి పలుచోట్ల చెట్లు కూలిపోయాయి. కోళ్ల ఫారం షెడ్లు ఎగిరి కిందపడ్డాయి. మామిడి కాయలు నేలరాలాయి. గుజ్జ గ్రామంలో పిడుగుపాటుకు రెండు పాడి ఆవులు మృతి చెందాయి.

వలిగొండ : మండల వ్యాప్తంగా మోస్తరు వర్షం కురిసింది. వెంకటాపురంలో జక్కుల కృష్ణకు చెందిన ఆవు పిడుగుపాటుకు గురై మృతి చెందింది. దాని విలువ సుమారు రూ.70 వేలు ఉంటుందని, ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుడు కోరారు.

మోత్కూరులో గాలి వానకు విరిగి పడిన చెట్టు

మోత్కూరు : అనాజిపురంలో విరిగిన స్తంభం

అడ్డగూడూరు : కోటమర్తిలో పిడుగుపాటుకు మృతి చెందిన బాలమల్లు

వలిగొండ : వెంకటాపురంలో పిడుగుపాటుతో మృతి చెందిన ఆవు

అడ్డగూడూరు : కోటమర్తిలో పిడుగుపాటుతో మృతి చెందిన గేదె